విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 21, ఫిబ్రవరి 2023

ఆరోగ్యంపై అశ్రద్ధ చేయవద్దు

విశాలాంధ్ర-విడపనకల్లు: విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించవద్దని విడపనకల్లు మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం మాళాపురం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సంబంధిత పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జయభారతి, ఆరోగ్య పరిరక్షకులు, ఆరోగ్య కార్యకర్త బి లక్ష్మి, నూర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మల్లేశ్వరి పేర్కొన్నారు. సోమవారం ఫ్యామిలీ ఫీజీసియన్ ప్రోగ్రాంలో భాగంగా ఉద్దేహాళ్ గ్రామంలో వైద్యాధికారి మల్లేశ్వరి బిపి, సుగర్, గర్భవతులు, బాలింతలు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 104 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రుక్మిణి, ఎంఎల్‌హెచ్ పి. నాగమణి, ఏఎన్ఎం జైనబి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశ వర్కర్లు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో సంచలనం రేకెత్తించిన జంట హత్యల కేసులో నిందితులను అరెస్టు చేశారు.పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి నర్సింగప్ప మాట్లాడుతూ 9 మంది నిందితులను, రెండు కార్లు, ఓ ద్విచక్ర వాహనం హత్యకు ఉపయోగించిన పిడిబాకు హార్డ్ డిస్క్ బూడిదలను గుంతకల్లు డిఎస్పి నర్సింగప్ప స్వాదినం చేసీ వెల్లడించినట్లు తెలిపారు. మరో ఆరు మంది నిందితులు పరారీలో ఉన్నట్లు డిఎస్పి నర్సింగప్ప వెల్లడించారు.గత 30 సంవత్సరాలగా ఉన్న ఆస్తివివాదాలే హత్యకు కారణాలుగా వెల్లడించారు. వారం రోజులుగా రెక్కీ నిర్వహించిన అనంతరం సాయంత్రం 6 సమయంలో హత్యకు పాల్పడినట్లు తెలిపారు. గుత్తి సమీపంలోని బాట సుంకులమ్మ దేవాలయం సమీపంలో తలదాచుకున్నట్లు తెలుసుకొని వలపని నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.మరో ఆరు మంది నిందితులను త్వరలోనే పట్టుకుని రిమాండ్కు తరలిస్తామని పేర్కొన్నారు. కేవలం ఐదు రోజులలోనే హత్య కేసు చేదించి నిందితులు పాటిల్ భరత్ సింహారెడ్డి ,పాటిల్ సుగుణ,దీపం సుబ్బరాయుడు,ఈడిగ ప్రకాష్ గౌడ్ ,చెండేపల్లి దేవేంద్ర రెడ్డి,దూదేకుల మాలతి,దూదేకుల అబ్దుల్లా,మలేనపల్లి వడుగూరు గోవిందప్ప,చెండేపల్లి గోవర్ధన్ రెడ్డి లను అరెస్టు చేసిన సీఐలు గణేష్ ,రామసుబ్బయ్య, ఎస్ఐ తిరుపాల్, జమేదార్ వెంకటేష్, కానిస్టేబుల్ చిరంజీవి తోపాటు ఇతర సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

ఉపాధ్యాయు,పట్టభద్రుల నామినేషన్ల స్వీకరణ

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎమ్మెల్సీ అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు ను జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్ స్వీకరించారు. నేడు కడప-అనంతపురము-కర్నూల్ ఉపాధ్యాయ, పట్టభద్ర, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలను వెల్లడించిన ఎన్నికల అధికారి ఉపాధ్యాయుల నియోజక వర్గం
1. సందె మాధవరావు (ఇండిపెండెంట్), పట్టభద్రుల నియోజక వర్గం 1. ఎం. ఆనంద్ కృష్ణ (ఇండిపెండెంట్), 2. పోతుల నాగరాజు (ఇండిపెండెంట్), 3. పిల్లకదపు చంద్రశేఖర్ (ఇండిపెండెంట్), 4. రాగిరి చంద్రప్ప (ఇండిపెండెంట్), 5. సల్కాపురం అమృత్ కుమార్ (ఇండిపెండెంట్), 6. నల్లాని రమేశ్ నాయుడు (ఇండిపెండెంట్), స్థానిక సంస్థల నియోజకవర్గం నామినేషన్ ఎవరూ దాఖలు చేయలేదు.

ఉత్సాహంగా మండల స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎణ్ణేరంగనాథేశ్వర స్వామి ఉత్సవంలో భాగంగా సోమవారం మండల స్థాయి కబడ్డీ పోటీలు హెూరాహెూరిగా సాగాయి. మండల స్థాయి కబడ్డీ పోటీ లో గోవింద్ వాడ జట్టు మొదటి బహుమతి 8,000రూపాయలు గెలుచుకోగా, శ్రీరంగ గట్ట జట్టు రెండో బహుమతి 5,000 రూపాయలను బహుమతుల దాత వైకాపా మండల నాయకులు లోకేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీల నిర్వహకులు రాజశేఖర్, చెన్నప్ప, సూరి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

తమ స్థలాన్ని ఎలా కొలుస్తారంటూ ఆత్మహత్యయత్నం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలో సోమవారం రైతులు తహశీల్దార్ కార్యాలయంలో పలువురు బాధితులు లక్ష్మీ నారాయణ,నాగేంద్ర, వన్నూరప్ప పురుగుల మందు సీసాలతో ఆత్మహత్య యత్నం చేశారు. విడపనకల్లు మండల కేంద్రంలోని 531ఏ, 531బి సర్వే నెంబర్లులో 26 శెంట్లు స్థలం వివాదంలో ఉంది. జయరాములు అనే వ్యక్తి స్థలాన్ని సర్వే చేయాలని తహశీల్దార్ కు అర్జీ పెట్టుకున్నారు. అధికారులు ఆదేశాలతో సర్వే చేయడానికి బాధితులకు నోటీసులు అందజేశారు. దీంతో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న బాధితులు లక్ష్మీ నారాయణ,నాగేంద్ర,వన్నూరప్ప అనే స్థలం బాధితులు మా స్థలంలో ఎలా సర్వే చేస్తారంటూ సర్వే అధికారులను నిలదీశారు. అధికారుల ఎదుటే బాధితులు లక్ష్మీ నారాయణ,నాగేంద్ర, వన్నూరప్పలు పురుగుల మందు సీసాలతో ఆత్మహత్య యత్నం చేశారు. అక్కడ ఉన్న స్థానికులు వారిని అడ్డుకున్నారు. స్థలంలో అనుభవంలో ఉన్నామన్నారు. దీంతో సర్వేయర్ శ్రీనివాసులు , తహశీల్దార్ వచ్చిన తర్వాత మాట్లాడుదామని చెప్పడంతో బాధితులు ఆందోళన విరమించారు.

సాగులో ఉన్న భూమికి పట్టా ఇవ్వండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామానికి చెందిన జి.హనుమంత రాయుడు అనే తనకు సర్వేనెంబర్ 413 భూమిలో దాదాపు ఐదు సంవత్సరాల నుండి సాగులో ఉన్నాను. తాను సాగులో ఉన్న భూమికి పట్టా ఇప్పించాలని పలుమార్లు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాను. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే చేస్తూ ఉన్నది. ఈ భూ సర్వేలో భూమి లేని, సాగులో ఉన్న రైతులకు భూమికి పట్టా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే తాను సాగు చేసుకుంటున్న భూమికి పట్టా ఇవ్వాలని దాదాపు మూడు నెలల నుంచి కలెక్టర్, తాహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నాను. కానీ ఎలాంటి స్పందన లేదు. స్పందన లేకపోగా తాను తన భూమికి పట్టా ఇవ్వాలని అధికారులు కోరుతూ ఉంటే గ్రామంలోని కొంతమంది వ్యక్తులు ఈ భూమి తాను సాగులో ఉన్నానని తనపై దౌర్జన్యానికి దిగుతున్నారు. కావున అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాను సాగు చేసుకుంటున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతున్నానన్నారు.

జోరందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

సూర్యోదయమే వాకర్స్ ను కలసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనంతలో సీపీఐ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు సోమవారం సీపీఐ నగర కార్యదర్శి, ఎఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు శ్రీరాములు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఇన్సాఫ్ నాయకుడు అల్లిపిర తో పాటు పలువురు ఆపార్టీ అనుబంధ సంఘాల నాయకులు సూర్యోదయాన్నే నగరంలోని ఆర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ , క్రీడాకారులను కలసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా కత్తి నరసింహా రెడ్డిని, పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల నాగరాజును బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు చాంద్ బాష,శ్రీనివాసులు, మున్నా, ఎఐటియుసి నాయకుడు రమేష్, ఎఐవైఎఫ్ నగర అధ్యక్షుడు శ్రీనివాసులు, చేతి వృత్తి దారుల సమాఖ్య నాయకులు నాగప్ప, రాజు, నరసింహా మూర్తి, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

చెక్కభజన బృందానికి అభినందనలు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని రేణిమకులపల్లి గ్రామానికి చెందిన సుంకులమ్మ తల్లి చెక్కభజన బృందం చెక్కభజన పోటీలలో జిల్లాలోని మొదటి బహుమతి సాధించడంతో ఆ బృందాన్ని గ్రామ సర్పంచ్ బోయ రామాంజనేయులు సోమవారం అభినందించారు. ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పెద్దవడుగూరు మండలం చిన్న ఒడుగూరు గ్రామంలో జిల్లాస్థాయి చెక్కభజన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో రేణిమాకులపల్లి గ్రామానికి చెందిన చెక్కభజన బృందం ప్రేక్షకులను, భక్తులను ఆకట్టుకోవడంతో నిర్వాహకులు మొదటి బహుమతిగా ఎంపిక చేసి రూ.25 వేల నగదును బృందం యొక్క సభ్యులకు అందజేశారు. చెక్కభజన బృందం ప్రతిభ కనపరిచి మొదటి స్థానం సాధించడానికి కృషి చేసిన బృందం యొక్క గురువు టి రాము, సహాయ గురు, ధనంజయలను కూడా గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తో పాటు గ్రామస్తులందరూ కూడా అభినందించారు.

విద్యా బోధనాలయాల్లో మూఢ విశ్వాసాలతో హెూమాలా?

విద్యాలయాలు చదువు నేర్పేందుకు హెూమాల కోసం కాదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఇటీవల జరుగుతున్న వరస మరణాల నేపథ్యంలో శాంతిని కాంక్షిస్తూ అనంతపురం శ్రీ క్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రామకృష్ణా రెడ్డి మృత్యుంజయ హెూమం నిర్వహించారు.ఈ విషయాన్ని ఎఐఎస్ఎఫ్ నాయకులు తప్పుబట్టారు. ఈ మేరకు సోమవారం ఎస్కేయు ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కుల్లాయి స్వామి,చిరంజీవి మాట్లాడుతూ ఇటీవల 25 మంది వివిధ కారణాలతో మరణించారని అవేదన వ్యక్తం చేశారు. టీచింగ్ 500 ల రూపాయలు,నాన్ టీచింగ్ వంద రూపాయలు చెల్లించాలని రిజిస్టర్ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు.విశ్వవిద్యాలయాల్లో కులమతాలకు అతీతంగా విద్యాబుద్ధులు చెప్పాల్సిన వీసి రామకృష్ణా రెడ్డి పూజలు, హెూమాలంటూ సమయం వృథా చేస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికే విద్యార్థులు లేక చరిత్ర కలిగిన శ్రీకృషదేవరాయ విశ్వవిద్యాలయం మూతపడే స్థితికి వచ్చిందని విమర్శించారు.వీసి లు,ఆచార్యులు యూనివర్సిటీ అభివృద్ధి కోసం యోచించాలని విద్యార్థులకు మూఢ నమ్మకాలను పెంచడానికి కాదని హితవు పలికారు. ఉన్నత చదువులు చదివి విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తూ మూఢవిశ్వాసాలతో మృత్యువును అరికట్టడానికి హెూమాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రాథమిక విధుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ అపనమ్మకాలు మూఢ విశ్వాసాల పట్ల దూరంగా ఉండాలని రాజ్యాంగం చెబుతున్నా యూనివర్సిటీ అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మతపరమైన ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని ఆర్టికల్ 28 లో రాజ్యాంగం వివరించిందని యునివర్సిటీ అధికారులు తెలుసుకోవాలన్నారు. నేడు హెూమాలు నిర్వహించే ఆచార్యులు భవిషత్ లో క్షుద్ర పూజలు చేసేందుకు వెనుకాడరని ఏకరువు పెట్టారు. ఇలాంటి మూఢవిశ్వాసాల హెూమాలు విశ్వవిద్యాలయంలో మరోసారి జరిగితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఉపకులతి జారీచేసిన ఉత్తర్వులను రిజిస్టర్ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు నటరాజ్, ఉమామహేష్, శివ, విశ్వ, పవన్, ఈశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-ఉరవకొండ: వైసిపి బలపరుస్తున్న రాయలసీమ పశ్చిమ పట్టభద్ర నియోజక వర్గ అభ్యర్థి వెన్నపూసల రవీంద్రారెడ్డి, మరియు ఉపాధ్యాయ అభ్యర్థి రామచంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమము ఈనెల 22 బుధవారము ఉదయము 11.00 గంటలకు ఉంటుందని ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ పశ్చిమ రాయలసీమ జిల్లాలలోని పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఉపాధ్యాయు ఎన్నికల వైఎస్ఆర్సిపి పరిశీలకులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉరవకొండ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసిన సమర్థులైన రవీందర్ రెడ్డి కి మరియు రామచంద్ర రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

వీసీ, రిజిస్టర్‌లను తక్షణం విధుల నుండి తొలగించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కులమతాలకతీతంగా విద్యార్థులకు విజ్ఞానాన్ని బోధించాల్సిన విసి, రిజిస్ట్రార్లు మూఢ నమ్మకాలను, మూఢ విశ్వాసాలను తెరపైకి తెస్తున్నారని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మండిపడ్డారు.ఈ మేరకు యువజన సమాఖ్య నాయకులతో కలసి సోమవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ అటు దేశం ఇటు రాష్ట్రం నలుమూలల నుండి అన్ని మతాల విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువు కోసం వస్తుంటారని గుర్తు చేశారు. అలాంటి విద్యాలయంలో అభ్యసించేందుకు యూనివర్సిటీలో ఉపకులపతి, రిజిస్ట్రార్లు మతబోధకులుగా మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్దేశించిన మృత్యువును ఆపేందుకు ఎస్కేయూ లో మృత్యుంజయ హెూమం తలపెట్టడం హేయమైన చర్య అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వెంటనే అలాంటి వారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.మృత్యుంజయ హెూమం చేయాలని ఆదేశాలు జారీ చేసి టీచింగ్ స్టాఫ్ తో 500 లు, నాన్ టీచింగ్ స్టాఫ్ తో 100 లు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులతో 100 రూపాయలు వసూలు చేయడం అత్యంత దారుణమని తూర్పారబట్టారు. మేధా సంపద అధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత యునివర్సిటీ ఆచార్యులపై ఉందని సూచించారు.తమ మతపరమైన ఆలోచనలు విద్యార్థులపై ప్రభావితం చూపే విధంగా విసి,రిజిస్టర్లు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి రాము, లిఖిల్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

విశాలాంధ్ర-గుంతకల్లు: మానసికోలాసానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము తెలిపారు. స్థానిక రైల్వే గ్రౌండ్ లో ఎస్ జి చాలెంజెస్ ట్రోఫీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలోని ఓ మ్యాచ్ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటలను సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో తీసుకుని క్రీడలలో పాల్గొనడం మంచిదని క్రీడాకారులకు సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించారు. ఉదయం నిర్వహించిన మ్యాచ్లో రైల్వే క్యాంపు ఏమో 11 వండర్స్ టీం పై విజయం సాధించింది మధ్యాహ్నం బెంగుళూర్ జట్టు మరియు సోఫియా గైస్ జట్ల మధ్య పోటీ జరిగింది. మ్యాచ్ ను వీక్షించేందుకు తెలుగుదేశం నాయకులు రామ గౌని అనిల్ కుమార్ గౌడ్ , సీనియర్ క్రికెటర్లు జోసెఫ్ , ఇనాయతుల్లా తదితరులు తోపాటు ప్రేక్షకులు హాజరయ్యారు.

జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామ సచివాలయాల ఉద్యోగులు జవాబుదారీగా పనిచేస్తూ... ప్రజలకు మె రుగైన సేవలందించాలని హెూంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఐపీఎస్ సోమవారం రాప్తాడు సచివాలయం-1 ను ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లితో సందర్శించారు. ముందుగా ఉద్యోగుల విధులు, ప్రజలకు ఎలాంటి సేవలు అందుతున్నాయి...? సచివాలయం ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధిపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో శాంతిభద్రతలపై మహిళా పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ ప్రసాదరెడ్డి, సీఐ మోహన్, ఎంపీడీఓ సాల్మన్, ఎస్ఐ ఆంజనేయులు, సర్పంచ్ సాకే తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సత్తా ఏంటో చూపించాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు నారా లోకేష్ పాదయాత్రకు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన స్వగృహంలో రాప్తాడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, వివిధ విభాగాల నాయకులతో సమావేశమయ్యారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు నారా లోకేష్ చేపట్టిన 4వేల కిలోమీటర్ల పాదయాత్రను విజయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర వచ్చే నెలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చేరుకుంటుందన్నారు. ముందుగా కదిరి, ధర్మవరం తరువాత రాప్తాడులోకి పాదయాత్ర వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు దీనికి సన్నద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలో ఏ ఏ ప్రాంతాల మీదుగా పాదయాత్ర ఉంటే బాగుంటుందనే అంశం పై చర్చించారు. ప్రజా సమస్యలు ఎక్కువగా కనిపించే విధంగా పాదయాత్ర సాగేలా ఉండాలన్నారు.

కిడ్నాప్‌కు యత్నించిన నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-యాడికి :మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన బాస్కర్ రెడ్డి తనను పెళ్లి చేసుకోవాలని గత రెండు సం,,ల నుండి వెంటపడుతూ ఉండేవాడని,సదరు యువతీకి పెళ్లి నిశ్చయమైందని తెలుసుకొని ఆమెను ఎక్కడికైనా బలవంతంగా తీసుకొని వెళ్లి పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకొని ఈ నెల 17వ తేది మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో యువతీ తన ఇంటిలో వంటరిగా ఉన్న సమయంలో బాస్కర్ రెడ్డి, అతని స్నేహితుడు చంద్ర, చిలక వెంకట రాముడు, వన్నూరు మరోక వ్యక్తి తో కలిసి సదరు యువతిని డమ్మీ తుపాకితో బెదిరించి ఆమెను ఎక్కడికైనా తీసుకొనివెళ్లి పెళ్ళిచేసుకోవాలని ప్రయత్నించాడని,యువతీ పిర్యాదు మేరకు యాడికి పోలిస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.సదరు పై కేసులో దర్యాప్తులో భాగంగా ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ముద్దాయిలైన గాలి భాస్కర్ రెడ్డి, చిలక వెంకటరాముడు, షేక్ వన్నూరు,లను సోమవారం మద్యాహ్నం సమయంలో యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్ వద్ద అరెస్ట్ చేసి, భాస్కర్ రెడ్డి వద్ద వున్న డమ్మీ తుపాకిని, ఏపీ 39 ఆర్ ఎస్ 4268 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని కేసు ముందు చర్య నిమిత్తం తన స్వాధీనంలోకి తీసుకొని పై ముద్దాయిలను రిమాండ్ కు తరలించ డమైనదని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.

మార్చి 20న ఛలో పార్లమెంట్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతరేక విధానాలపై మరోసారి ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీపీఐ అనుబంధం ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో రైతు సంఘం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై మర్చి నెల 20 న ఛలో ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడునల్లచట్టాలు,రైతు వ్యతిరేక విధానాలపై సంవత్సరం పాటు రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో సంవత్సరం పాటు ఉద్యమించారని గుర్తు చేశారు.ఫలితంగా ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు జిల్లా రైతు సంఘం నాయకులు బండిరామక్రిష్ణ,మనోహర,మధుయాదవ్ ,నాగేశ్,వెంకట నారాయణ, నరసింహులు,మారుతి,శేఖర్ కుల్లాయప్ప, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యను బోధించాల్సిన విశ్వవిద్యాలయాల్లో మూఢవిశ్వాసాల పేరిట హెూమాలా ?

విశాలాంధ్ర-కనేకల్లు: విశ్వవిద్యాలయాల మంచి కోసమా లేదా ఉపకులపతి రామకృష్ణారెడ్డి రెండవసారి ఉపకులపతిగా నియమించుకోవడానిక హెూమం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం నందు ఉన్నటువంటి అధికారులు విశ్వవిద్యాలయ కొరకు యూనివర్సిటీ నందు హెూమం నిర్వహించాలి అనుకున్న దానిని పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా పూర్తిగా ఖండిస్తున్నాం.ఈ సందర్భంగా పిడిఎస్యు రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు మతి భ్రమించి ప్రవర్తిస్తున్నారని, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వరుస మరణాలు సంభవిస్తున్నాయనే ఉద్దేశంతో మరణాలను అరికట్టడానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ జారీ చేసినటువంటి మృత్యుంజయ హెూమం ఉత్తరువుల పేరిట యూనివర్సిటీ అధికారుల నుంచి డబ్బులు వసూలు చేసి హెూమం చేయాలనే నిర్ణయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎంతో ఉన్నత చదువులు చదివి విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేస్తూ మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాల పట్ల మృత్యువును అరికట్టడానికి మృత్యుంజయ హెూమమును నిర్వహించడానికి తలపెట్టిన నిర్ణయం చాలా సిగ్గుచేటు. ఎందుకు అనగా ఏదైతే రాజ్యాంగం ప్రాథమిక విధులలో పేర్కొన్న శాస్త్రీయ దృక్పథను పెంపొందిస్తూ మూఢనమ్మకాలు మూడ విశ్వాసాల పట్ల దూరంగా ఉండాలని చెప్తున్నా యూనివర్సిటీ అధికారాలు రాజ్యాంగ నిబంధనలను తూట్లు పొడుస్తూ తీసుకుంటున్నారు. నిర్ణయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎందుకు అనగా ఏదైతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 28 ప్రకారం ప్రభుత్వ విద్యా సంస్థలలో మతపరమైన ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించకూడదని వివరిస్తుంది. ఈరోజు మృత్యుంజయ హెూమం నిర్వహిస్తారు, రేపు పొద్దున క్షుద్ర పూజలు చేస్తారు, మూడవిశ్వాసాల పేరిట మూఢనమ్మకాల పేరిట ఇలాంటి హెూమాలు పూజలు చేస్తూ ఉంటే చూస్తూ ఉండబోమని హెచ్చరిస్తున్నాం. మృత్యుంజయ హెూమం చేసినంత మాత్రాన విధి రాసిన చావును ఎవరు జయించలేరు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్, పిడిఎస్ యు నాయకులు కిశోర్, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఈనెల 21వ తేదీన మంగళవారం నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వజ్ర కరూర్ జడ్పిటిసి సభ్యులు తేజేశ్వరి, కురుబ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు వసకేరి రమేష్ బాబు, ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున తెలిపారు. సోమవారం వజ్రకరూరు మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ శాంతారాం ఆస్పత్రి వారి సౌజన్యంతో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రధానంగా గుండె, కంటి ఆపరేషన్లు మరియు మోకాలు, భుజము, మెడకు సంబంధించిన సమస్యలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు కూడా ఉచితంగానే నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు తెలిపారు. ఆపరేషన్లు అవసరమైన వారికి సంబంధించి సదుపాయాలు అన్నీ కూడా ఉచితంగానే అందించడం జరుగుతుందని, అలాగే వైద్య శిబిరానికి వచ్చే ప్రజలందరికీ కూడా భోజన సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 21, ఫిబ్రవరి 2023

మాజీ ఎంపీ కుటుంబానికి న్యాయం జరిగింది

విశాలాంధ్ర-పెనుగొండ: దివంగత బీసీ నేత, మాజీ ఎంపీ సానిపల్లి గంగాధర్ సతీమణి మంగమ్మకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ప్రకటించడంతో మాజీ ఎంపీ కుటుంబానికి న్యాయం జరిగిందని వాల్మీకి ఎస్టీ సాధన రాష్ట్ర నేత, పెనుకొండ నియోజకవర్గం వైసిపి నాయకులు పొగాకు రామచంద్ర సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైకాపా ఆవిర్భావం ప్రారంభంలో 2012- 2014 సంవత్సరాల మధ్య మాజీ ఎంపీ గంగాధర్ సతీమణి మంగమ్మ పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారన్నారు. వాల్మీకి కులంలోని ఒక వర్గం వ్యతిరేకించడంతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ నారాయణను పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారన్నారు. సానిపల్లి మంగమ్మ కష్టాన్ని గుర్తించి ప్రస్తుతం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకిలను గుర్తించిన సీఎంకి వచ్చే ఎన్నికలతోపాటు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో వారంలోగా అభివృద్ధి పనులలో పురోగతి కనిపించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను కలెక్టర్ బసంత్ కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ నిర్మాణాలు నాడు నేడు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు సచివాలయ సేవలు పై ఆర్డీవోలు,

తాహసిల్దార్లు, ఎం డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు తదితర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామూహిక గృహప్రవేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యం ఉండగా జిల్లాకు సంబంధించి జగనన్న లే అవుట్ లలో 10,600 ఇల్లు పూర్తి చేయాలని ఉండగా ఇప్పటివరకు 4150 పూర్తి కావడం జరిగిందన్నారు. మరో 6450 ఇళ్ళు పూర్తి చేయాల్సి ఉందని, ఇల్లా నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయాలు ఎలాంటి పెండింగ్ లేకుండా సేవలు అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ శాఖ పీడి చంద్రమౌళి రెడ్డి, పంచాయితీ రాజ్ ఇ ఇ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తుకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలో సోమవారం సేవ్ ధర్మవరం కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఐ కొట్టాలకు చెందిన రంగం రామాంజనమ్మ రంగం రాము ఇంట్లో కరెంటు సప్లై లేదని అధికారులకు ఫిర్యాదు చేస్తే మీ ఖర్చుతో విద్యుత్ ఫోలు వేయించుకోమని తెలిపారని, మాకు ఆ స్తోమత లేదని బాధితులు తెలపడంతో, వెనివెంటనే చిలకం మధుసూదన్ రెడ్డి స్పందించి తన సొంత నిధులతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రెడ్ క్రాస్ సొసైటీకి రూ. 50 వేలు విరాళం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి పెనుకొండ డివిజన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు 50 వేలు రూపాయలు విరాళం అందజేశారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ బసంత్ కుమార్ కు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెనుకొండ డివిజన్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉద్యోగులు 50 వేలు రూపాయలు అందించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అనేక సేవలు సమాజానికి అందిస్తోందని, విరాళంగా చెక్కును అందించిన ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఎవరికి వారు తమకు తోచినంత విరాళాలు అందించి సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ డి ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

ఆర్జెడీ ప్రతాప్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పట్టణంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగాఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు శివ మాట్లాడుతూ ఆర్జెడి ప్రతాపరెడ్డి అధికారిగా కాకుండా, అధికార పార్టీ ఎన్నికల ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారని, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, టీచర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ, అధికార దుర్వినియోగానికి పాల్పడటం దారుణమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం, కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఉండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ ఎన్నికల ఏజెంటుగా ఉన్న ఆర్ జెడ్ ప్రతాపరెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని , ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించినప్పటికీ, లెక్కచేయకుండా అహంభావంతో, హెచ్ఎంలతో, ప్రభుత్వ ఉపాధ్యాయులతో రహస్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకుల కుమార్, నవీన్, మురళి, వినోద్, మహమ్మద్, చందు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ఆర్ జె డి ప్రతాప్ రెడ్డి అధికారిగా కాకుండా, అధికార పార్టీ ఎన్నికల ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారని, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించేందుకు అడ్డదారులు తొక్కుతూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు హిందూపురం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు

గురిచేయడం కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏఐ యస్ యఫ్ పట్టణ నాయకుల వేణుగోపాల్, వర్షిద్, కార్తీక్, వరుణ్, దినేష్, హర్ష, మోహన్, గోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కదిరి: ఆర్జేడి ప్రతాపరెడ్డిని తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి రాఘవేంద్ర ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ విద్యాశాఖ అధికారి అయిన కడప ఆర్జెడీ ప్రతాప్ రెడ్డి అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఆదోని జ్యోతిర్మయి కాలేజీలో ఆదోని డివిజనల్ స్థాయి హెచ్ఎమ్స్ ,ఎమ్ఇఓ

ల సమావేశం పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏంటనీ ప్రశ్నించి నిరసన తెలియజేసిన ఏఐఎస్ఎఫ్,నాయకులపై పోలీసులను ఉసిగొల్పి లాఠీఛార్జ్ చేయించారని, ఆదోని వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ అత్యుత్సాహం ప్రదర్శించి, దుర్మార్గంగా అరెస్టు చేయడం జరిగిందని, నిరసనలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ 20 మంది కార్యకర్తలని దుర్మార్గం గా అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తక్షణమే అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను విడుదల చేసి, విద్యార్థి నాయకులను తీవ్రంగా కొట్టి, గాయపరిచిన వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ ను సస్పెండ్ చేయాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పశ్చిమ నియోజకవర్గంలో (కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలు) హెడ్మాస్టర్స్ ,ఎమ్ఈఓ ,లతో సమావేశాలు జరిపి అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారులను బెదిరిస్తున్న అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ప్రతాపరెడ్డి పై ఎన్నికల కమిషన్ శాఖాపరమైన చర్యలు తీసుకొని సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేస్తున్న విద్యార్థి, యువజనసంఘాల నాయకుల అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నల్లజోడు పవన్ , శేషం మహేంద్ర, నాయకులు వేణు, నవీన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిని సందర్శించిన స్పెయిన్ దేశస్థులు

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంను సోమవారం మధ్యాహ్నం 25 మంది స్పెయిన్ దేశస్థులు సందర్శించారు. వీరు హిందూపురం రూరల్ మండలంలోని పూలకుంట గ్రామంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సంఘాల సభ్యులతో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లేపాక్షిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి సెల్ఫీలను తీసుకున్నారు. అదేవిధంగా ఆలయంలో జరుగుతున్న చండీయాగంలో పాల్గొని వారి భక్తిని చాటుకున్నారు. ఏటీఎల్ వన్నూరు స్వామి, ఎస్టిల్ క్రిష్ణయ్యతో పాటు జిఓఎస్. సిఓఎస్ లు వారి వెంట ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోనే మీర్జాపురం పంచాయతీ పాతదేవరపల్లికి చెందిన పోతిరెడ్డి(37) యువకుడు ద్విచక్ర వాహనంలో వెళ్తూ ప్రమాదానికి గురై మృతి చెందాడు. బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద లింగప్ప కుమారుడు పోతిరెడ్డి కదిరి ప్రాంతంలో తాగునీటి పథకంలో పనిచేస్తున్నాను. పండుగ సందర్భంగా సొంత గ్రామానికి వచ్చి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఇరగల్లపల్లి రోడ్డు నందు కొత్తచెరువు బయలుదేరాడు. తలమర్ల దాటిన తరువాత కలవర్టును ఢీకొనడంతో గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు మార్గాన వెళ్లే వ్యక్తులు గుర్తించి గ్రామ ప్రజలకు తెలపడంతో మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీనితో వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింగన్న తెలిపారు.

విగ్రహ భూమి పూజకు ఆహ్వానం

విశాలాంధ్ర- హిందూపురం: చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 26న తేదన ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు, భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ స్వామి పరిపూర్ణానంద విచ్చేయుచున్న సందర్భంగా, ఉదయం పది గంటలకు సూగురు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి మేలాపురం వరకు (బైక్ ర్యాలీ) శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు మేలుకుర్తి హరి, కమిటీ సభ్యులు కలిసి బాలయేసు విద్యాలయం బలరాం రెడ్డిని, ఎన్లైట్ కాలేజ్ సురేష్ తోపాటు విద్యార్థులను సోమవారం ఆహ్వానించారు. 26వ తారీకు ఆదివారం జరగబోవు శోభాయాత్ర లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తంతంత గతిస్వం శివ, రవితేజా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సాయి, వినయ్, సేవికాసమితి గౌతమి, విద్య, సుప్రీయ, గోపిక, లిఖిత, దివ్య తోపాటు మహిళలు పాల్గొన్నారు.

జాతీయ జూడో పోటీలలో కాంస్య పథకం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల చెన్నైలో జరిగిన సబ్ జూనియర్ అండ్ క్రెడిట్ జాతీయస్థాయి జూడో ఛాంపియన్షిప్ లో మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న క్రీడాకారిణి కె. యశ్వితా సబ్ జూనియర్-28 కేజీల విభాగంలో కాంక్ష పథకంలో సాధించడం జరిగిందని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయసాయి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా సమానమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలు క్రీడల పట్ల మా పాఠశాలకు మంచి గుర్తింపు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాభివృద్ధి ధ్యేయం

విశాలాంధ్ర-అమడగూరు: గ్రా మాభివృద్ధే ధ్యేయంగా ఏర్పాటు చేయబడిన అమడగూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యను ప్రోత్సహించుటకై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు ఒక జ్ఞాపికను మరియు బహుమతిగా మూడు వేల రూపాయలను 2022-23 వ సంవత్సరం నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ మల్లికార్జున, కొక్కంటి సుమన్ బాబు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల సహకారంతో ప్రతి ఏటా ఇవ్వనున్నట్లుగా అమడగూరు యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నాగార్జున, ఉపాధ్యక్షులు సద్దాం, కార్యదర్శులు అశోక్ సులేమాన్ గౌరవ సలహాదారులు టైలర్ రామంజులు మరియు సభ్యులు ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, పోటీ తత్వాన్ని పెంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు తెలియజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఎమ్మెల్యే స్థానిక సంస్థల కోటా కింద ఎమ్మెల్సీ అభ్యర్థులుగా చంద్రగిరి ఏసురత్నం జయమంగళ వెంకటరమణ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం పట్ల పుట్టపర్తి నియోజకవర్గం వడ్డేరి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాలుగు రోడ్లు కూడలిలోనే నెహ్రూ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు చట్టసభలకు ఎంపిక చేయకుండానే వాడుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని ఎమ్మెల్సీలుగా ప్రకటించారు అన్నారు. ఆయనకు వడ్డెర సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. బాణసంచ పేల్చి హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వెంకటరాముడు, ఆంజనేయులు, జయ చంద్రమోహన్, తిరుపతేంద్ర, మారెప్ప, చక్రపాణి, పెద్దన్న, పూజారి పెద్దన్న, నారాయణ, బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూ వీసీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధన్వంతరి మహా మృత్యుంజయ శాంతి హెూమం పేరుతో మూఢనమ్మకాలను విశ్వవిద్యాలయంలో వ్యాప్తి చేస్తున్న యస్ కె యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ను సస్పెండ్ చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలి గానీ,అజ్ఞానంలో కి నెట్టేయ్యకూడదన్నారు. భావిభారత పౌరులను విజ్ఞాన వంతులుగా తయారు చెయ్యవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాల మీదఉన్న దన్నారు. కానీ ఈరోజు విశ్వవిద్యాలయాలు ఒక అజ్ఞానం వెదజల్లే కేంద్రాలుగాను , అధికారపార్టీలకు జైకొట్టే కేంద్రాలుగాను తయారు కావడం దారుణమన్నారు. అనంతపూర్లోని శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీ లో ఈనెల 24 ధన్వంతరీ మృత్యుంజయ శాంతి హెూమం చెయ్యటానికి,ఆ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఒక జివో విడుదలచెసి , అక్కడపనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్ ఒక్కొక్కళ్ళు 500 రూపాయాలు , నాన్ టీచింగ్ స్టాఫ్ ఒక్కొక్కళ్లు 100 రూపాయల లెక్కన ఇవ్వాలని , రిజిస్ట్రార్ లక్ష్మయ్య ఒక సర్క్యులర్ విడుదల చేసాడంటే వైస్ చాన్సలర్ ఎంత అజ్ఞానంలో వున్నాడో అర్థమవుతుందన్నారు. అక్కడ తరచు కొంతమంది విద్యార్థులు , అధ్యాపకులు చనిపోతున్నారని , దాని నివారణకొరకు మృత్యుంజయయాగం నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. చనిపోతుంటే శాస్త్రీయమైన కారణాలని కనుగొని, నివారించేందుకు చర్యలుతీసుకొకుండా ఇలాంటి యాగాలు , హెూమాలు చేయడమెంటన్నారు ? అని వారు ప్రశ్నించారు. ఈవిదంగా యజ్ఞయాగాలు చెయ్యటం ఇదిపూర్తిగా రాజ్యంగా వ్యతిరేక చర్య అన్నారు. ఇంతటి అజ్ఞాని, మూఢనమ్మకాలను పెంచిపోషించే వ్యక్తి కి వైస్ చాన్సలర్ గా వుండే అర్హత లేదన్నారు.ఒకప్రక్క ప్రపంచములోని మానవుడు, ఇతరగ్రహాలలో కాపురం పెట్టెందుకు ఉరకలు వెస్తుంటే , మనం మాత్రం విశ్వవిద్యాలయాలలో భూతవైద్యము , ఆవు మూత్రము , మృత్యుంజయ యాగము , వాస్తూ , జ్యోతిష్యం , మంత్రాలు అంటు వెనక్కి , ఆటవిక సమాజంలోకి వెళ్ళిపోతున్నామన్నారు. ఇదిచాలా సిగ్గుపడాల్సిన విషయమన్నారు. మనిషిని కోసి, బతికించగల డాక్టరులు సైతం ఆమధ్య గాంధీ అస్పత్రిలో మృత్యుంజయ యాగం చేసారంటే, మూఢనమ్మకాలు మనదేశంలొ ఏస్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు నని తెలిపారు.ఒక యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఈవిధమైన ఙ్ఞానపు , అనాగరికపు , ఆటవికపు , చాంధసపు భావాలకు లోనుకావడం చాలావిచారకరమన్నారు. ఇలాంటి మూఢనమ్మకాలకు విశ్వవిద్యాలయాలు వేదిక బాధాకరం అని, మనం చదివే చదువులు తార్కికంగా ఆలోచించడం, నేర్పించడం లేదనడానికి ఇదో నిదర్శనం అన్నారు. కనుక తక్షణమె అనంతపుర్ యస్ కె యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ను సస్పెండ్ చేసి , రిజిస్ట్రార్ జారీచేసిన జీవోను రద్దుచేసి , భవిష్యత్తులో ఇలాంటి ఛాదస్తపు ,అనాగరికపు పనులు ఎవరూ చెయ్యకుండా తగుజాగ్రత్తలు తీసుకొవా లని డిమాండ్ చేశారు.

జూడోలో ప్రతిభ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్డిటి ఆధ్వర్యంలో జూడో క్లబ్ ను నిర్వహించడం జరిగింది. ఆర్డిటి తరపున భూపాల్లో జరిగిన సెకండ్ ఖేలో ఆల్ ఇండియా ఉమెన్స్ జూడో ఛాంపియన్షిప్ పోటీలలో, ధర్మవరం విద్యార్థులు చూపిన ప్రతిభను చూపడం జరిగింది. ఈ సందర్భంగా మైనస్ 32 కేజీ విభాగంలో వై. సాయి ప్రియ ర్యాంకింగ్ మోడల్ ను సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే క్రీడల్లో పాల్గొన్న జూడో క్లబ్ క్రీడాకారులను అందరినీ కూడా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ చంద్రమూరి నారాయణరెడ్డి, పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి, పీఈటి అశ్విని, జూడో ఎన్ఐఎస్ కోచ్ ఇనాయత్ భాష అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువ ుతోపాటు క్రీడల పట్ల కూడా మంచి నైపుణ్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు.

జాడ లేని ఫుడ్ ఇన్స్పెక్టర్....

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని అతి తక్కువ తూకాలు తనదైన శైలిలో అధిక ధరలు ప్రతి ఆది, మంగళవారాల్లో విక్రయిస్తున్న మాంసాన్ని కల్తీచేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమల ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ మాంసాన్ని ఫ్రిజ్ లో పెట్టి అమ్ము కోవడం, నాణ్యత లేకపోవడంతో ప్రజలు వివిధ జబ్బులతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన తెలిపారు. అదే విధంగా మాట్లాడుతున్న సోమల ప్రకాష్ నాయుడు చికెన్, చే పలు, మటన్ నిలిచిపోయిన వాటిని ఫ్రిజ్లలో నిల్వ ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారని, వాటిని నివారించాలని కోరారు.

లేపాక్షిలో వైభవంగా చండీహెూమం

విశాలాంధ్ర-లేపాక్షి: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం నందు సోమవారం మద్యాహ్నం దుర్గాదేవి అమ్మవారికి చండి హెూమమును నిర్వహించారు. ఈ చండియాగం ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. యాగశాలలో హెూమాలు నిర్వహించి దుర్గాదేవి, వీరభద్రస్వామి, రఘునాథస్వామి, పాపనాశేశ్వరస్వామి, ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహాల చుట్టు ప్రదర్శన చేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా శివపార్వతులను సింహవాహనోత్సంలో ఊరేగించారు.

అభిషేకార్చనలు, మహా పూర్ణాహుతిహెూమము, పార్వటోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ముద్దిరెడ్డిపల్లికి చెందిన పామిశెట్టి శేఖర్. నాగభూషణరెడ్డి రజనీకాంత్ దంపతులు దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా రాత్రికి ముత్యాల పల్లకి, కీలుగుర్రాలు ప్రదర్శనలు జరుగుతాయని ఈఓ పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలోని జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పనులను లబ్ధిదారులు వేగవంతంగా నిర్వహించాలని హౌసింగ్ ఏఈ రమణారెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా గతంలో జగనన్న కాలనీలో 1000 మందికి పట్టాలు పంపిణీ చేశారని, వీటి నిర్మాణాలు ప్రతి ఒక్కరు చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణాలు చేపడితే త్వరగా బిల్లులు సిమెంటు పంపిణీ చేస్తామన్నారు. సోమవారం లబ్ధిదారులకు 3,000 మూటలను పంపిణీ చేసామన్నారు.

అన్నార్తులకు అన్నక్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద 5 రూపాయలకే 9వ రోజు అన్నా క్యాంటీన్ అన్నార్తుల కోసం బడుగు బలహీన వర్గాల మరియు ఆకలి కొన్నవారికి అన్నార్తులకు కడుపు నింపాలని ఉద్దేశంతో ఎందరో మహానుభావుల యొక్క స్ఫూర్తిదాయకంతో తన సొంత ఖర్చులతో భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ, క్రిష్టప్ప, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి రెడ్డి, సానిపల్లి గ్రామకమిటే అధ్యక్షుడు వెంకటేష్ ఇతరులు పాల్గొన్నారు.

చేనేతల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: చేనేతల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య హిందూపురం పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సోమవారం వారు పట్టణ చేనేత అనుబంధ

విభాగాలు నాయకులు కు సమావేశం ను నిర్వహించి, అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా చేనేతల సమస్యలను పరిష్కరించలేకపోవడం దారుణం అన్నారు. చేనేత సమస్యలపై టిడిపి నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. టిడిపి హయాంలో చేనేతలకు పలు పథకాలతో అభివృద్ధిని సాధించడం జరిగిందని, నేడు చేనేత పరిశ్రమ నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టు ముడి సరుకులు పెరుగుట, కరోనా దెబ్బకు కూడా చేనేతలు ఎన్నో కష్టాల పాలయ్యారని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఇవ్వాల్సిన 5 లక్షల ఎక్స్‌గ్రేషియా విడుదల జాప్యంపై ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పని కుమార్, షీలా మూర్తి, చట్టా లక్ష్మీనారాయణ, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి, బిబీ, చీమల రామాంజి, గడ్డం సూరి ,తోట వాసుదేవా, చెలిమి శివరాం, తొగట నారాయణస్వామి, కాశప్ప, మండల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం... పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా కడుపు నింపుతామని, నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలు మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు వివిధ గ్రామాల నుండి వారపు సంతకు వచ్చే ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, నాయకులు పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని వైయస్సార్సీపి ప్రభుత్వం లూటీ చేయడమే కాకుండా పేదవాడి కడుపుకు పట్టణం పెట్టడానికి కూడా శ్రద్ధ చూపలేకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బిలే సీనా, రాయపాటి శివ, బొట్టు కృష్ణ, చట్ట నారాయణస్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్ మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా... ఘనమైన పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S No: 72/2012 దావా వేసి పర్మనెంట్ ఇంజక్షన్ పొంది ఉన్నాము. ఈ జడ్జిమెంట్ లో ఘనమైన కోర్టు వారు ఈ ధావాలో ప్రతివాదులైన బి.దుర్గన్న, రాధాకృష్ణ, గోపాల్, లక్ష్మీనారాయణ, వీరుగాని, ఇతరులు గాని, వాళ్లకు సంబంధించిన బంధువులు గాని, ఏజెంట్లు కానీ షెడ్యూల్ దావాలో ఆస్తిలో జోక్యం చేసుకోకూడదని కోర్టు వారు తీర్పు ఇవ్వడం జరిగినది.

ఈ దావాలో తీర్పు ఇచ్చిన తర్వాత దావాలోని ప్రతివాదులు మరియు వారి వారసులు బి ఓబన్న S/O దుర్గన్న కొన్ని పత్రాలను సృష్టించి కోర్టు జడ్జిమెంట్ ను గౌరవించకుండా దుష్ప్రచారము చేస్తున్నారని తెలిసినది కావున సదరు షెడ్యూల్ దావాల ఆస్తి విషయంలో క్రయవిక్రయాలు జరిగిన మేము తీసుకోబోవు చర్యలకు వారే బాధ్యులగుదురు దీనిలో ఏమైనా అభ్యంతరాలు గాని అనుమానాలు గాని ఉన్న ఈ క్రింది కనపరిచిన న్యాయవాదిని సంప్రదించి వారి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చును

Schedule

Description of the property situated within RD of Hindupur SRD of penukonda and within the Revenue village limits of penukonda
S/NO: 1 Babu. Govt dry S.No 689-1
Extent A.C:1-81 1/2 **Bounded by East:** new colony **North:** Madakasira road
West: land in S.NO 689-1 **South:** land in S NO 689-2

G. MADHAN MOHAN REDDY
ADVOCATE, PENUKONDA
CELL No 9704514497